## దళితుల ఆత్మగౌరవం కాంగ్రెస్‌తోనే సాధ్యం...

- మాజీ ఎమ్మెల్యే సండ్ర విమర్శలు సరికాదు
- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య



2

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 02 ఫిబ్రవరి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# గుండె భద్రంగా వుంటేనే ఆరోగ్యం

- పద్మశ్రీ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు
- కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి: నున్నా నాగేశ్వరరావు
- కాలుష్యం ద్వారా పెరుగుతున్న స్కిన్ ఎలర్జీలు: ప్రముఖ చర్మ వ్యాదుల డాక్టర్ కందుల రాధిక రాణి



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ముందు అత్యంత కీలకమైన గుండె ఆరోగ్యకరంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిమ్స్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్, ప్రముఖ హార్ట్ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచించారు.గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం, మరియు CPM పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. మెడికల్ క్యాంపులో 200 మంది పేషెంట్లకు హార్ట్‌కు సంబంధించిన ECG ఉచితంగా తీయించి డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచనలు సలహాలు మిగతా 2లో..

## బయ్యారం ఉక్కులేదు... విమానాశ్రయాల ఊసులేదు

- కేంద్ర బడ్జెట్ పై ఎంపీ వద్దిరాజు స్పందన



3

## ఎన్నికల బడ్జెట్‌ను తలపిస్తోన్న కేంద్ర వార్షిక బడ్జెట్

- మోడీ చెప్పేదొకటి... చేసేది మరొకటి
- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం
- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శ



3



## యస్.బి.ఐ.టి.లో జేబియం క్యాంపస్ డ్రైవ్ సక్సెస్...

- 61 మంది విద్యార్థుల ఎంపిక

5

## దేశ గతినే మార్చేలా కేంద్ర బడ్జెట్



- ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనున్న భారత్
- 95శాతం కేంద్ర పథకాల ద్వారా తెలంగాణకు మేలు

5

## ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే, ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసం పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్

- ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌నీ వ్యతిరేకిస్తూ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి,మోడీ దిష్టిబొమ్మ దహనం

4



## కాబోయే వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఆయన అన్నలు-వదినెలు తమ కుటుంబ సభ్యులతో కలిసి కాబోయే వధూవరులు వెంకట్ వరుణ్-సాగరికలకు ఆశీస్సులు అందజేశారు. వెంకట్ వరుణ్ ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీల కోడలు అనీలకు స్వయానా తమ్ముడు. విన్నకోట అజయ్ కుమార్ (Late)-రేవతిపద్మల కుమారుడు వెంకట్ వరుణ్, హైదరాబాద్ వాస్తవ్యులు డాక్టర్ మహేంద్రనాథ్ రెడ్డి-పద్మల కుమార్తె సాగరికల నిశ్చితార్థం హోటల్ తాజ్ ఫలక్ నూమ ప్యాలెస్ లో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర, వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు-డాక్టర్ అర్చిత, డాక్టర్ గంగుల గంగాభవానిలు హాజరై అక్షింతలు వేసి కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు గాయత్రి గ్రానైట్స్ ఫైనాన్స్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, వద్దిరాజు ప్రీతమ్, గంగుల సనవ్, సౌరవ్,వద్దిరాజు సహశ్రిక, వద్దిరాజు సమర్థ్ తదితరులు హాజరయ్యారు.

## రండి సార్...

- ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు దేవేందర్-ఇందిరలను వారి సమీప బంధువులు గుండ్లపల్లి రామారావు-నిర్మల దంపతులు తమ కుమారుడి పెళ్లికి రావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు. రామారావు-నిర్మల కుమారుడు సాయి సృజన్ పెళ్లి రాజమండ్రి వాస్తవ్యులు రుద్రగడ శ్రీనివాస్-మంగతాయారుల ఏకైక కుమార్తె రమ్య మాలిక లక్ష్మీతో ఈనెల 12వతేదీన బుధవారం రాత్రి 9:06 గంటలకు రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో ఉన్న మంజీర ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ హాలులో జరుగుతుంది. పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాల్సిందిగా కోరుతూ శనివారం రాత్రి వారు శుభలేఖలు అందించారు.

## కొరిపల్లి శ్రీనివాస్‌కు సన్మానం...



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కొరిపల్లి శ్రీనివాస్‌కు "డాక్టర్ రేట్ " వరించిన సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమైక్య సూర్యాపేట జిల్లా మునగాల గ్రామం వాస్తవ్యులు పచ్చి గళ్ళ శ్రీకాంత్ వారి తల్లిగారు పచ్చి గళ్ళఈశ్వరమ్మ అక్క బావ అనంతుల జ్యోతి అనంతుల రవి కొరిపల్లి శ్రీనివాస్‌ని ఖమ్మం వారి నివాసంమర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు తినిపించి శాలువా కాఫీ శుభాకాంక్షలు తెలియజేసినరు మీరు మీ తల్లిదండ్రులు కూతురు జ్ఞాపకార్థగా వేద సంహిత ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఇంకా ఎన్నో సేవలు చేయాలని శుభాకాంక్షలు తెలిపారు.

# గుండె భద్రంగా వుంటేనే ఆరోగ్యం

(మొదటిపేజీ తరువాయి..)

చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హార్ట్ ఎటాక్ వస్తే ఖరీదైన ఆపరేషన్‌గా భావించారని ఇప్పుడు ప్రస్తుతం ఆధునిక టెక్నాల జీ వైద్యం ద్వారా తక్కువ ఖర్చుతో ఆపరేషన్ లు చేయడానికి వీలు ఏర్పడింది అని పేర్కొన్నారు. పేదలకు పూర్తిగా వైద్యం అందించాలని కోరికతో తాను నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ గా వున్నపుడు పేషెంట్లు కోసం మౌలికమైన సౌకర్యాలు కోసం ప్రయత్నం చేశాను అని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆహారం తీసుకొన్న






తర్వాత కచ్చితంగా ఆహారం జీర్ణం కావడానికి వ్యాయామం చేయాలని కోరారు. రోజూ వారీ పనిలో భాగంగా వ్యాయామం వుండే విధంగా చూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో %ఎఙూఎ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం



చేయాలని కోరారు. ఈ మెడికల్ క్యాంపు కు మరో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ స్కిన్ డాక్టర్ కందుల రాధిక రాణి మాట్లాడుతూ సమాజం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చర్మ వ్యాదులు ఎదుర్కొనే వారి సంఖ్య బాగా పెరిగింది అని, రానున్న కాలంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచించారు. నగరాల్లో కాలుష్యం పెరగటం వల్ల కూడా శరీరంపై చర్మ వ్యాదుల ప్రభావం పడుతుందని, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా స్కిన్ ఎలర్జీలను ఎదుర్కోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ తదితర అనారోగ్య సమస్యలకు డాక్టర్ లు పరిక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మరియు కంటి, చెవి,ముక్కు గొంతు, అలాగే చర్మవ్యాధులకు పరిక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ చీకటి భారవి , డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జి. రాజేష్, పార్టీ ఖమ్మం, పాలేరు డివిజన్ కార్యదర్శిలు వై. విక్రమ్, బండి రమేష్,నాయకులు వై. శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, %వీ% సుబ్బారావు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, పగడాల నాగేశ్వరరావు, శ్రీదేవి , నర్రా రమేష్, శివనారాయణ, పామర్తి వాసు, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, పి వాసు , స్వామి, జె వెంకన్న బాబు, భద్రం, డి వీరబాబు, నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవం కాంగ్రెస్‌తోనే సాధ్యం...

- మాజీ ఎమ్మెల్యే సండ్ర విమర్శలు సరికాదు
- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు దళితుల సంక్షేమానికి కట్టుబడి వారి అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీతోనే దళితుల ఆత్మగౌరవం పెరిగిందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశం లో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ.. సండ్ర వెంకట వీరయ్య గారికి ఇప్పుడు మాదిగ జాతి గుర్తుకు వచ్చిందా లేక స్థానిక సంస్థల ఎన్నికల కోసం కులం గురించి మాట్లాడుతునరో అర్ధం కావటం లేదు మాదిగ ఏబీసీడీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది దానికి సాక్ష్యం సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీ లో మా ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ప్రకటన చేశారు దాని కొనసాగింపుగా ఏక సభ్య కమిషన్ ను నియమించి న్యాయ పరంగా ఎలాంటి చిక్కులు లేకుండా చేయటనే ప్రభుత్వం పని చేస్తుంది. మాదిగ ఏబీసీడీ అమలు చేసి తీరుతుంది మా కాంగ్రెస్ ప్రభుత్వం. చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది తప్పకుండ అమలుచేసి తురితుంది. మీరు 10 సం,,లు అధికారం లో ఉండి ఏమి చేశారు మాదిగ జాతి కానీ దళితలు కానీ, మాదిగ మంత్రి లేకుండా చేసిన పార్టీ మీ పార్టీ ఆ రోజు మాదిగ జాతి గుర్తుకు రాలేదా, మాదిగ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య ను తొలగించినప్పుడు మాదిగ జాతి గుర్తుకు రాలేదా మాజీ ఎమ్మెల్యే గారికి, ఎస్సీ కార్పొరేషన్ అసలు ఉందా లేదో తెలియదు మీ ప్రభుత్వం లో, ఒక్క దళితడు కి లోన్స్ రాలేదు, ఇండ్లు ఏమి ఇవ్వలేదు దళితులకు మూడు ఎకరాలు ఇస్తా అని ఒక్క ఎకరం కూడ ఇవ్వలేదు అప్పుడు మీరు ఏమి చేసారు, అప్పుడు జాతి ఏమయినది, దళిత బంధు కూడా ఆ రోజు మరియమ్మ లాక్ అప్ డెత్ జరిగితే అప్పుడు %జ్రూా% నాయకులగా భట్టి విక్రమార్క గారు పోరాటం చేస్తే దళిత బంధు వచ్చింది మీరు గాని మీ పార్టీ నాయకులు పోరాటం చేస్తే రాలేదు, మాదిగ జాతి ఎక్కువ ఉన్న నియోజకవర్గం లో మీరు మాదిగ అయివుండి కూడా మీరు ఓటమి పొందారు అంటే సత్తుపల్లి లో కాంగ్రెస్ పార్టీ కి మాదిగ జాతి ఓట్లు వేసి గెలిపించారు అప్పుడైనా మీకు అర్ధం కావాలి కదా మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీ వైపు ఉంది అని ఇప్పుడు మీరు కొత్తగా కాంగ్రెస్ పార్టీ నీ మాదిగ జాతి నుండి వేరు చేయాలనే మీ మాటలను మాదిగ జాతి నమ్మాదు మిమ్మల్ని మీ పార్టీ నీ నమ్మరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో జిల్లా లో కాంగ్రెస్ పార్టీ కే దళితలు మాదిగలు ఓట్లు వేసి భట్టి విక్రమార్క గారు శ్రీనివాస రెడ్డి గారు తుమ్మల నాగేశ్వరావు గారు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ నాయకత్వం లో అత్యదిక సీట్లు గెలుస్తాంమని తెలియజేస్తున్నం. ఈ సమావేశం లో దళిత నాయకులు వంగూరి రవి, కొలికపింగు సుదర్శన, తోళ్ళ రాకేష్, కుక్కల నరేష్, కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కులేదు... విమానాశ్రయాల ఊసులేదు

- కేంద్ర బడ్జెట్ పై ఎంపీ వద్దిరాజు స్పందన

**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

పార్లమెంట్ లో వరుసగా 8వ సారి జాతీయ బడ్జెట్ (కేంద్ర బడ్జెట్)ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ తన వార్షిక బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చెయ్యి చూపారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు పదేళ్లుగా పలుమార్లు డిమాండ్ చేస్తూ వస్తున్న బయ్యారం ఉక్కు పరిశ్రమ గాని రాష్ట్రాన్ని కొత్తగా ప్రతిపాదించిన విమానాశ్రయాలు ఆటగాని తన బడ్జెట్లో ప్రస్తావించలేదని ఆయన విమర్శించారు. ఈ ఆర్థిక (2025-26) సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టినా ఇందులో తెలంగాణకు ఒక పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయం. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల్ని



మరోసారి తీవ్ర నిరాశపర్చింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించారు. బీహార్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటును ప్రకటించి, తెలంగాణలోని మామూనూర్ పునరుద్ధరణ, కొత్తగూడెం, ఆదిలాబాద్ లలో విమానాశ్రయాలను గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం తీవ్ర అభ్యంతరకరం. వీటి విషయమై పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును స్వయంగా కలిసి వినతిపత్రమిచ్చి కోరడం జరిగింది. అయినా కూడా ఈ విమానాశ్రయాల ఏర్పాటు గురించి బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం అన్యాయం.పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్ట్ కు జాతీయ హెూదానిచ్చి నిధులు కేటాయించాలనే తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ ను పెడచెవిన పెట్టడం శోచనీయం. బీఆర్ఎస్ కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ , మరికొన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లు,సైనిక్ స్కూల్స్,కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలల ఏర్పాటు ప్రస్తావనే లేకపోవడం శోచనీయం. ఈ బడ్జెట్ లో రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చి మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించడం సంతోషకరం. నిర్మలమ్మకు తెలంగాణతో సత్సంబంధాలు ఉండి కూడా బడ్జెట్ లో ఈ విధంగా వివక్ష చూపడం విచారకరం.

# ఎన్నికల బడ్జెట్‌ను తలపిస్తోన్న కేంద్ర వార్షిక బడ్జెట్

- మోడీ చెప్పేదొకటి... చేసేది మరొకటి
- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం
- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఒక్కమాటలో చెప్పాలంటే... శనివారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ తన పద్దులో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారు. బీహార్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తయారు చేసిన బడ్జెట్ల కనిపిస్తోంది. వాస్తవానికి మోడీ చెప్పేదొకటి చేసేది మరొకటి అని నిరూపించడానికి ప్రత్యక్ష నిదర్శనం ఈ బడ్జెట్... వన్ నేషన్ వన్ ఎలక్షన్ అని మోడీ చిలక పలుకులు పలుకుతూ... రాష్ట్రాలకు ఇవ్వాల్సి న ప్రాధాన్యతను బడ్జెట్లో ఏ మాత్రం ఇవ్వకపోవ డం ఈ బడ్జెట్ స్పష్టతనిస్తోందని ఎమ్మెల్సీ, బీఆర్ ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ విమర్శించారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ తెలంగాణ ప్రజలను నిరాశపరచి



ంది.. నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రం తీవ్ర వివక్షకు గురైందని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టులకు, పథకాలకు మోడీ సర్కార్ ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచినా తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది శూన్యం.. ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి కూడా మన రాష్ట్ర న్యాయమైన డిమాండ్లు, హక్కులను, కేంద్రం ముందు ఉంచలేకపోయారు.. కేంద్ర మంత్రులు బండి సంజయ్ కిషన్ రెడ్డి లు కేవలం అలంకారప్రాయమైన మంత్రులేనని తేలిపోయింది.. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రుల తీరు తమకు మంత్రి పదవులు ఉంటే చాలు రాష్ట్రానికి నిధులు రాకపోయినా పర్వాలేదు అన్నట్లుగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంతో రేవంత్ రెడ్డి అసమర్థత మరొకసారి బయటపడిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటు ఇష్టం లేని మోడీ , ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి వివక్ష చూపిస్తున్నారు.. తెలంగాణ రైల్వే లైనులు, ఎయిర్ పోర్టులు, నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్రం చేయూతనివ్వడం లేదని విమర్శించారు. రాష్ట్రానికి ఐఐఎం, ఐఐటీ లాంటి సంస్థలను కేటయించాలని ఎప్పుడినుంచో అడుగుతున్నా ..ఈ బడ్జెట్ లో కూడా కేటాయించలేదు. జిల్లా కో నవోదయ విద్యాలయం కేటయించాలన్న విజ్ఞప్తిని పెడచెవిన బెట్టారు. అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూల్స్ ఉన్నా ఈ బడ్జెట్ లో కూడా తెలంగాణ సైనిక్ స్కూల్ కు నోచుకోలేదన్నారు. ఎన్నికలు జరిగే బీహార్ రాష్ట్రానికి వరాలు ప్రకటించారు. ఎన్నికలుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదు మోడీ వన్ నేషన్ వన్ ఎలెక్షన్ అంటారు ..కానీ రాష్ట్రాలను ఒకేలా చూడటం లేదని విమర్శించారు. మధ్యతరగతి ప్రజలకు ఇన్ కం టాక్స్ లో ఊరట నివ్వడాన్ని ఆహ్వానిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అభిప్రాయపడ్డారు.

# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

శనివారం తెలంగాణ భవన్ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ %ఁ% బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నం బ్రహ్మయ్య, కనగాల



వెంకటరావు, నాయకులు ముత్యాల వేంకటప్పరావు, బొమ్మెర రామ్మూర్తి, బలుసు మురళీకృష్ణ, పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, అంబేద్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భార్య మీద అనుమానంతో హత్య చేసిన భర్త

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**



అనుమానం ఇద్దరు భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టడమే నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తన భార్యపై అనుమానంతో భర్త తాను మనిషి అన్న విషయాన్ని కూడా మర్చిపోయి మానవ మృగంలో మారి భార్య శరీరంలో చెప్పకూడని అవయవాన్ని కత్తితో చీల్చి హత్య చేసిన సంఘటన దుమ్ముగూడెం మండలం గోవిందాపురం గ్రామంలో శు క్రవారం రాత్రి జరిగింది. ఈ దారుణ సంఘటనకు సంబంధించి స్థానికంగా లభించిన వివరాల్లోకి వెళ్తే. దుమ్ముగూడెం మండలం గోవిందపురం గ్రామానికి చెందిన తాటి నరసింహారావు అనే గిరిజనుడితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏడుగురాళ్ళ పల్లి గ్రామానికి చెందిన జయ( 30) తో గత 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వీరికి ఆదిత్య, దీపక్ కుమార్ అని ఇద్దరు కుమారులు కూడా జన్మించారు. సుఖమయంగా సాగుతున్న వీరు దాంపత్య జీవితంలో గత కొద్ది నెలలుగా అనుమానం అనే భూతం ఆవహించింది భార్య జయని భర్త నరసింహారావు తరచూ అనుమానిస్తూ అప్పుడప్పుడు కుటుంబంలో తగాదాలు కూడా జరుగుతుండేవి. ఈ క్రమంలో గత ఐదు రోజుల క్రితం నుండి తన భర్త తన భర్త సోదరుడు మరి కొందరితో కలిసి రోజు విపరీతంగా మద్యం తాగుతూ ఏ పని చేయకుండా భార్యను ఇబ్బంది పెడుతున్నాడు. ఈ ఇబ్బందులు తట్టుకోలేక ఆర్య గత నాలుగు రోజుల క్రితం ఏడుగురాళ్లపల్లి తన అమ్మగారింటికి వెళ్లిపోయింది. శుక్రవారం చర్ల మండలం సత్యనారాయణపురంలో చదువుతున్న తన కుమారుని చూసేందుకు తన అమ్మగారి ఇంటి వద్ద నుండే వచ్చింది. ఇదే సమయంలో భర్త కూడా గోవిందాపురం గ్రామం నుండి సత్యనారాయణపురం రావడంతో ఇరువురు కలిసి తమ కుమారుని తీసుకొని గోవిందాపురం ఇంటికి చేరుకుని అదే ఊర్లో జరుగుతున్న ఒక శుభకార్యానికి హాజరై భోజనం చేసి ఇంటికి వచ్చారు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి యధాతదాగా ఇంటి పనులను పూర్తిచేసుకుని నిద్రిస్తుండగా మద్యం మత్తులో ఉన్న నరసింహారావు రాత్రి సుమారు 10 గంటల సమయంలో తాను తాటికల్లు గీయడానికి ఉపయోగించే పదునైన కత్తిని తన భార్య శరీరంలో చెప్పకూడని ప్రాంతంలో దూర్చి శరీర భాగాన్ని చీల్చాడు దీంతో భార్య కేకలు పెడుతూ తీవ్ర రక్తస్రావంతో తనను రక్షించమని ఇంటి నుండి బయటకు పరుగు తీసి సమీపంలో ఉన్న ఇళ్ల దగ్గరికి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ తీవ్ర రక్తస్రావంతో ఆరుబయట కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందింది. అందరూ నిద్రిస్తున్న సమయంలో ఈ ఘటన జరగడంతో ఏమి జరుగుతుందో చుట్టుపక్కల వారికి ఏమీ అర్థం కాలేదు. మధ్య మత్తులో ఉన్న నరసింహారావు తానే తన భార్యను చంపినంటూ రాత్రి సమయంలో గోవిందపురం గ్రామమంతా తిరిగి చెప్పుకున్నాడు. ఇదే క్రమంలో పోలీసులకు కూడా నరసింహా రావే తానే తన భార్యను చంపానని సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో రాత్రికి రాత్రి పోలీసులు నరసింహారావుని అదుపులోకి తీసుకొని. పోలీస్ స్టేషన్ కి తరలించడంతోపాటు మృతదేహాన్ని భద్రాచలం ఏరియా హాస్పిటల్కి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతురాలి తల్లిదండ్రులకు అప్పగించగా శనివారం చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు జరిపినట్లు తెలిసింది. ఈ దారుణ ఘటనతో ఒక్కసారిగా గోవిందపురం పరిసర ప్రాంతాలు ఉలిక్కిపడ్డాయి. మానవ మృగంలా మారి హత్య చేసిన నరసింహారావు పై మహిళలు మండిపడుతున్నారు. నరసింహారావుని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. తల్లి కళ్ళముందే చనిపోయి తండ్రి హత్య కేసులో జైలుకు వెళ్లి తల్లిదండ్రులు లేక మీరు ఇద్దరు పిల్లలు అనాధలుగా మిగిలారు.

## భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అవమానం

- **ముత్యాలమ్మ అమ్మవారి జాతర కార్యక్రమాల పుస్తకంలో ఎమ్మెల్యేను విస్మరించిన ఆలయ కమిటీ**



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుకి అవమానం. దుమ్ముగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవములు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఓ పుస్తకం అచ్చు వేయగా అందులో జాతర కార్యక్రమాల వివరాలు పేర్కొంటూ అలాగే దాతలు ధన రూపేనా వస్తురూపేనా అమ్మవారి జాతరకు అందించిన విరాళాల సంబంధించిన వివరాలను పేర్కొంటారు దీంతోపాటు స్థానిక ఎమ్మెల్యే ని ముఖ్య అతిథిగా అతని ఫోటోతో ఒక పేజీలో అచ్చు వేస్తారు. మరికొందరు ప్రముఖులు ఫోటోలను కూడా అచ్చు వేస్తారు ఇదంతా ప్రతి జాతరకి జరిగే సాధారణ విషయమే కానీ ఈసారి స్థానిక మండలానికి చెందిన ఈ వ్యక్తి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటరావు ఫోటో గాని పేరు గాని ఆ పుస్తకంలో ప్రచురించలేదు. దీంతో ఈ పుస్తకాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఫోటో గాని పేరు గాని ఆ పుస్తకంలో లేకపోవడానికి గమనించి నియోజకవర్గ ఎమ్మెల్యే పైగా స్థానిక మండలానికి చెందిన వ్యక్తి అతని ఫోటో పేరు ఓ కాంగ్రెస్ నాయకులు ముత్యాలమ్మవారి జాతరకమీటికి చైర్మన్ తర్వాత రెండవ ముఖ్య బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తిని అడగగా ఎమ్మెల్యే ఫోటో పేరు ప్రచురించలేదు ఇప్పుడు ఏంటంటే అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు తెలిసింది. ఈ విషయంపై కాంగ్రెస్ నాయకులను వివరణ కోరగా భద్రాచలం ఎమ్మెల్యే ఆదివాసి గిరిజనుడు అయినందునే ముత్యాలమ్మ జాతర మహోత్సవ కార్యక్రమ వివరాల పుస్తకంలో స్టానికి ఎమ్మెల్యే ఫోటో గాని పేరు గాని ప్రకటించలేదని విమర్శించారు. అదే జాతర కమిటీ అచ్చువేసిన పుస్తకంలో గుడికి ఎటువంటి సహాయ సహకారాలు అందించిన అనేకమంది ప్రచురించడం ప్రచురించడం జరిగిందని ఇది ముమ్మాటికి ఆదివాసి ఎమ్మెల్యేని అవమానించమని అవమానించడమేనని అన్నారు. నియోజకవర్గంలో ఏ చిన్న కార్యక్రమం జరిగిన సాధారణంగా స్థానిక ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం అతనితో ఆ కార్యక్రమాన్ని ప్రారంభించడం వంటి కార్యక్రమాలు అధికార అనధికారికంగా జరుగుతుంటాయని కానీ ఓ పెద్ద జాతర కూడా ఎమ్మెల్యే పుట్టి పెరిగిన స్థానిక మండలంలో జరుగుతుంటే అతని పేరు ఫోటో ప్రచురించకుండా ఈ రకంగా అవమానించారని నాయకులు వాపోయారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి చొరవతో ఐటిసి పి ఎస్ పి డి సారపాక వారి సౌజన్యంతో పదోతరగతి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సమయంలో విద్యార్థులకు ఐటిసి బిస్కెట్లను, కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఇచ్చిన అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్నిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్ణశాల లో మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి విద్యార్థికి రోజుకు 15/ లు చొప్పున 38 రోజులు కు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మండలం లోని మూడు జిల్లా పరిషత్ పాఠశాల ల్లోఈరోజు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి, ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసం పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్

- **కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు,ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు**
- **ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ**
- **సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి,మోడీ దిష్టిబొమ్మ దహనం.**




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రభుత్వ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసి,పేద ప్రజలపై తీవ్ర భారాలు మోపి కార్పొరేట్లకు అనుకూలంగా కేవలం ఢిల్లీ, బీహార్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు, తెలంగాణకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎలాంటి కేటాయింపులు లేకుండా పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వర రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, మోడీ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి సరిత క్లినిక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం బిజెపి,మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న నాగేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ప్రజలకు అతి ముఖ్యమైన విద్య రంగానికి, వైద్య రంగానికి, ఉద్యోగాల కల్పనకు కావాల్సిన అధిక నిధులను కేటాయించలేదని, యల్.ఐ.సి లాంటి అనేక భీమా రంగ ప్రభుత్వ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ, కార్పొరేట్ పెట్టుబడులను పెట్టే విధంగా రూపకల్పన చేశారని,బడ్జెట్ లో ముఖ్యంగా నిత్యవసర,పెట్రోల్,డిజిల్ ధరలను పెంచి పేద ప్రజలపై తీవ్ర భారాలను మోపారని, బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం త్వరలో జరగబోవే డిల్లీ, బీహార్ ఎన్నికలలో బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించి ఎన్నికలలో దొడ్డి దారిలో గెలవాలని పెట్టిన బడ్జెట్ లాగా ఉందని,బీజేపీ,యన్.డి.ఏ పాలిత రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ నిధులు కేటాయించారని,తెలంగాణకు తీవ్ర అధిక నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. బడ్జెట్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అనేక ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కానీ, యూనివర్సిటీ ఏర్పాటుకు కానీ,భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ కి,ప్రాజెక్టుల,పరిశ్రమల స్థాపనకు కానీ అసలు నిధులు కేటాయించకపోవడంతో తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. వెంటనే కేంద్ర బడ్జెట్ నీ సవరించాలని లేనియెడల దేశ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాధినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, యం.ఏ.జబ్బార్, దొంగల.తిరుపతిరావు షేక్.మీరా, పిన్నిటి.రమ్య, తాల్లపల్లి కృష్ణ, సుధాకర్, త్రి టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, వన్ టౌన్ కార్యదర్శి షేక్.నాగుల్ మీరా, అర్బన్ మండల కార్యదర్శి బత్తుల ఉపేందర్ ,జిల్లా నాయకులు నైమునిస.బేగం, అమరావతి, కుమారి, చింతల రమేష్, టీ.ప్రవీణ్, సదానందం, పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాయ లేడి బడ్జెట్

- **పి.ఎస్.యూ.లు - ఎల్.ఐ.సి.కి ఎసరు**
- **ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసం గాలం**
- **గిట్టుబాటు ధరలు - మద్ధతు ధరల ఊసేలేదు**
- **ధరల మంటకు పరిష్కారమేది**
- **తెలంగాణకు, ఖమ్మం జిల్లాకు మొండిచెయ్యి**
- **నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025%–%26 కేంద్ర బడ్జెట్ మాయలేడిని మరిపించేలాగ ఉందని, ఢిల్లీ, బీహార్ ప్రజల ఓట్లకు గాలం వేసే లక్ష్యంతో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. 50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్లో ద్రవ్యోల్బణం–ధరల మంటకు ఉపశమనం లేదన్నారు. విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు తగ్గాయన్నారు. వ్యవసాయ రంగానికి, సంక్షోభానికి పరిష్కారం లేదు. కనీస మద్దతు ధరల చట్టం, గిట్టుబాటు ధరల హామీ లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీకి కోత పెట్టారని, ప్రభుత్వరంగ సంస్థల, ఎల్.ఐ.సి. ఉసురు తీసే ఎఫ్.డి.ఐ.లకు 100 శాతం గేట్లు తెరిచారని, ప్రజా సంపదను కార్పొరేట్ తిమింగలాలకు, విదేశీ ఎం.ఎన్.సి.లకు దోచిపెట్టే కుట్రలకు బడ్జెట్లో మార్గం సుగమం చేశారని విమర్శించారు. ధరలు పెరిగి నిజ వేతనాలు పడిపోయి, 2017%–%18 నాటికి జీతాలు పడిపోతే 12 లక్షల ఆదాయ పరిమితికి పన్ను మినహాయింపుల గురించి గొప్పగా చెప్పటం విడ్డూరమన్నారు. పెట్రోల్, డీజిల్ లను జి.ఎస్.టి. పరిధిలోకి తీసుకురాకుండా నిలువు దోపిడీకి పాల్పడుతూ మధ్య తరగతికి భారీ ఉపశమనం అనేది నిజం కాదన్నారు. తెలంగాణకు అన్యాయం చేశారని, విభజన హామీలు, బయ్యారం ఉక్కు పరిశ్రమ, భద్రాచలం%–%కొవ్వూరు రైల్వేల్కెను, జాతీయ రహదారుల ఊసేలేదన్నారు. మొత్తం దేశానికి ఉన్న అప్పు ఎంత? దానికి కట్టే వడ్డీలు ఎంత చెప్పలేదన్నారు.



# కార్పొరేట్ అనుకూల బడ్జెట్

- ఫసల్ భీమా, ఎరువులు సబ్సిడీ తగింపు
- విభజన హామీ ప్రకారం తెలంగాణ కు ప్రత్యేక నిధులు కేటాయింపు చేయాలి
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం



వైరా టౌన్, కెరటం న్యూస్

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్లో వ్యవసాయ రంగంలో ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్ల రూపాయలు, ఫసల్ భీమా కు3 వేల కోట్ల రూపాయల కోత పడింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయి అంటూ ప్రసంగం చేశారు కానీ దేశం లో మూడు, నాలుగు రాష్ట్రాల కు నిధులు కేటాయింపులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారు అని అన్నారు, విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం కు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ రంగం కు, ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరసింహారావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి శ్రీనాథ్, సంక్రాంతి పురుషోత్తం, ఎస్ డి పాషా,వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, కామినేని రవి, అమరనేని కృష్ణ, సంక్రాంతి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ గతినే మార్చేలా కేంద్ర బడ్జెట్

- ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనున్న భారత్
- 95శాతం కేంద్ర పథకాల ద్వారా తెలంగాణకు మేలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశ గతినే మార్చేలా ఉందని, ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణకు 95శాతం కేంద్ర ప్రభుత్వ పథకాలు మేలు చేస్తాయని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అభిప్రాయపడ్డారు. పేద, మధ్యతర గతి, యువత, రైతు సంక్షేమ పద్దు. దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ ఇదేనని వినోద్ రావు స్పష్టం చేశారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు విప్లవాత్మకమనీ, తెలంగాణ సహా దేశంలో ఒక్కో ఉద్యో గికి రూ.80 వేల వరకు ఆదా అవుతుందని అన్నారు. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూల మైన బడ్జెట్ ఎన్నడూ రాలేదని వినోద్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. 7.7 కోట్ల మంది రైతు లకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాల్విడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని బీజేపీ నేత తాండ్ర అన్నారు.. తెలంగాణలో 50 లక్షల మందికి పైగా రైతులకు రూ.5 లక్షల దాకా రుణం పొందే అవకాశం ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంటు అందుబాటులోకి తెచ్చే విధంగా ఈ బడ్జెట్ ఉంది. ఎంఎస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు అంకురాలకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని ప్రకటించడం ద్వారా యువతకు ఎంతో మేలు కలుగుతుంది. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా బడ్జెట్ను రూపొం దించడం గొప్ప విషయమని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు హర్షం వ్యక్తం చేశారు. 2014 నుంచి మోడీ నేతృత్వంలో తీసుకున్న ఎన్నో సంస్కరణల ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని తాండ్ర వినోద్ రావు తెలిపారు.

# యస్.బి.ఐ.టి.లో జేబియం క్యాంపస్ డ్రైవ్ సక్సెస్...

- 61 మంది విద్యార్థుల ఎంపిక



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రముఖ అంతర్జాతీయ ఆటో రంగ సంస్థ జేబియం గ్రూప్ సంస్థకు తమ కళాశాలకు చెందిన 61 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఆటో రంగంలో పెరుగుతున్న ఆదరణ దృష్ణ ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని కృష్ణ అభిప్రాయ పడ్డారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ఎంపికలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించు కోవాలని వారు సూచించారు. 37 దేశాలలో విస్తరించి ఉన్న జేబియం సంస్థ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. వివిధ దశలలో నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వార్షిక ఆధాయంగా 2 లక్షల పై చిలుకు అందుతుందని వారు తెలిపారు. తదనంతర కార్యక్రమంలో వారు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ ఉద్యోగానికి గాను నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ఈ.ఈ. ఈ. మరియు ఈ.సి.ఈ. విద్యార్థులకు అవకాశం కల్పించామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఆటో రంగం, బస్సులు మరియు ఎలక్ట్రిక్ వెహికిల్స్ తయారిలో అంతర్జాతీయంగా విస్తరించిన జేబియం సంస్థ తమ విద్యార్థులను ఎంపిక చేడడం సదవకాశం అని వారు తెలిపారు. భవిష్యత్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ నని, రవాణా రంగంలో మరిన్ని ఆవిష్కరణలు రానున్నాయని వారు అభిప్రాయప డ్డారు. ఈ కార్యక్రమంలో జేబియం సంస్థ హెచ్. ఆర్. హెడ్ బి. ప్రేమా నాథ్, అసిస్టెంట్ మేనేజర్ పురుషోత్తం తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, డాఎం జె. రవీంద్రబాబు, డా యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో... ఎమ్మెల్యేలకు సన్మానం



ఖమ్మం టౌన్, కెరీర్ న్యూస్

ఖమ్మం పర్యటనలో భాగంగా శనివారం డాక్టర్ గోపీనాథ్ గృహముకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజులు వచ్చిన సందర్భంగా ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాల తో సన్మానించారు . అనంతరం ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య తెలంగాణ గౌరవ అధ్యక్షులు గుడిపూడి కృష్ణ , ఉపాధ్యక్షులు గండమాల ప్రభాకర్,ప్రధాన కారర్యదర్శి పాలకుర్తి భాస్కర్ , జాయింట్ సెక్రటరీ పణితి రమేష్ బాబు, బుర్రి నర్సింహారావు , కోశాధికారి ముత్తమల ప్రకాష్ , కమిటీ సభ్యులు దుంపల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## "పే బ్యాక్ టు సొసైటీ"- క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఉన్నత చదువులు చదువు ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు గత 10 సం ఆసరా గా నిలుస్తూ ఆర్థిక సహాయం చేస్తున్న పే బ్యాక్ టు సొసైటీ – ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ 5 వ సం. ర క్యాలండర్ ని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి , తెలంగాణా ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల రాష్ట్ర ఫౌండర్ అధ్యక్షులు , రిటైర్డ్ ఐ పి ఎస్ , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్ లు ఆవిష్కరించారు . ఈ కార్యక్రమ్మాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యేలు వివేక్ , నాగరాజ్ లు మాట్లాడుతూ భారతరత్న డా బి ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్స్ పలాలు అనుభవించిన వారు వచ్చిన సమాజానికి సహాయ సహకారాలు అందిస్తూ వాటిలో ముఖ్యంగా మన సమాజములోని పేదల విద్యకు ఆసరాగా నిలవాలని కోరినారు . ఈ యొక్క కార్యక్రమంలో పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు , సొసైటీ బాద్యులు డా ఎమ్ ఫ్ గోపినాథ్ , జాతీయ మాలల అధ్యక్షులు జి. చెన్నయ్య , పల్లా రాజశేఖర్ , జమ్మి జైపాల్ , చీహేచ్ కనకయ్య , డి ప్రతాప్ , బి ప్రవీణ్ , ఐ ఎమ్ జె ఏ జర్నలిస్తుల బాద్యులు నుండి పప్పుల వేణు , బాబురావు , యు రమేష్ , జి సాయిబాబు , కే దిలీప్ , ఎర్రా రమేష్ , వి మోహన్ , యు జగన్ , ఐ ఎమ్ ఎల్ ఏ లాయర్ల సంగం బాద్యులు మర్రి ప్రకాష్ , వరద నరసింహారావు , పూర్వ పబ్లిక్ ప్రాసిక్యూయెటర్ తలమల హస్సేన్ , లింగాల రవికుమార్ , ప్రభాకర్ , జి కృష్ణ , నర్సింహారావు , రమేష్ , ఎమ్ ప్రకాష్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మవారి జాతర మహోత్సవములకు వేళాయే

- ఫిబ్రవరి 3న అఖండ జ్యోతిని వెలిగించడంతో ప్రారంభం కానున్న జాతర
- నాడు గరిగెలు నేడు అమ్మవారుగా
- భక్తుల భక్తి విశ్వాసానికి ప్రతీకగా మానవ ప్రమేయం లేకుండా తనకి తానుగా మోగే గుడి ధ్వజస్తంభం గంట
- రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఇతర ప్రాంతాల నుండి వేలాదిగా తరలి రానున్న భక్తజనం
- జాతర తొమ్మిది రోజులు భక్తులను అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- జాతరకి సర్వం సిద్ధం. ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా.గణేష్ రెడ్డి





**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాటి దుమ్ముగూడెం మండల కేంద్రం దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి తీరాన తరతరాలుగా వెలిసిన భక్తులు కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవములు ఫిబ్రవరి 3వ తేదీన అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ప్రతి రెండు సంవత్సరంకు ఒకసారి ఈ జాతర మహోత్సవములు జరుగు తుండగా ఈ 23వ జాతర మహోత్సవములకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతరలో ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుంటే తమ కష్టాలు తీరుతాయని భక్తులకు అపార నమ్మకం ఇక్కడ ఈరోజు అమ్మవారు వేలాదిగా భక్తులు దర్శించుకుంటూ వారి మొక్కలను చెల్లించుకుంటూ ఉంటారు. జాతర ప్రారంభం ఫిబ్రవరి మూడో తేదీ అర్ధరాత్రి రెండు గంటలకు ఐదుగురు ఆలయ పెద్దలు ముత్యాలమ్మ అమ్మవారి చెట్టు వద్దకు వెళ్లడం, తెల్లవారుజామున గంగ వద్దకు వెళ్లి గంగాజలం తెచ్చి అమ్మవారికి అభిషేకం చేయడం, అమ్మవారిని అలంకరించడం, ఉదయం 9 గంటలకు ఊరు నలుగు దిక్కులలో పొలిమేర కట్టడం సాయంత్రం భాజా భజంత్రీలతో మొదటిగా గరిగలు ఊరేగింపుగా వెళ్లి కొత్త బంగారం తీసుకురావడం అఖండ దీపం వెలిగించడంతో జాతర ప్రారంభం అవుతుంది. ఈ జాతర మహోత్సవములకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక చతిస్గడ్



ఒరిస్సా తదితర అనేక రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకుని వెళుతుంటారు.

**అమ్మవారు ఎప్పుడు వెలిచారు! నాడు గరిగెలు, నేడు అమ్మవారుగా**

దుమ్ముగూడెం గ్రామంలో నేడు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి రూపంలో భక్తుల పూజలు అందుకుంటూ భక్తులను అనుగ్రహిస్తూ కోర్కెలు తీరుస్తున్న అమ్మవారు వెలయడానికి ఓ ప్రత్యేక చరిత్ర ఉంది. మొదటగా దుమ్ముగూడెం లో అమ్మవారి స్థానంలో కేవలం గరిగెలు మాత్రమే ఉండేవి. 1948లో పిన్నింటి ఎర్రమ్మ తండ్రిగారు ఒక గరగని గ్రామానికి బహుకరించారు. రెండవ గరిగను వాడ పట్ల శ్రీరాములు తండ్రిగారు బహుకరించగా మరో భక్తుడు మూడో గరిగను బహుకరించగా ఈ మూడు గరిగలతో గ్రామస్తులు చిన్న పెంకుటిల్లు



ఏర్పాటు చేసి అందులో ఈ మూడు గరుగలను ప్రతిష్టించి ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా ఉండాలని జాతర నిర్వహిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాటి యువకులు గ్రామంలో అమ్మవారిని ప్రతిష్టించాలని కంకణం కట్టుకొని కొద్దిపాటి చందాలు వసూలు చేసి అమ్మవారి విగ్రహాన్ని తయారు చేయించి 1979లో మొదటిసారిగా అమ్మవారిని ప్రతిష్టించారు. నాడు ఆలయానికి ధర్మకర్తగా ప్రధమ చైర్మన్ గా తాళ్లపూడి పైడి రావు గుడి నిర్వహణ బాధ్యతలు చూసుకుంటూ గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల భక్తుల వద్ద విరాళాలు సేకరించి ఆలయాన్ని నిర్మించి అభివృద్ధి చేశారు. నాటినుండి ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది.



**అమ్మవారి మీద విశ్వాసం నమ్మకానికి ప్రతీకగా తనకు తానుగా మోగే గంట**

అమ్మవారి జాతరలో 3వరోజు బుధవారం ,6వ రోజు శనివారం, 9వ రోజు మంగళవారం ఆఖరి ఊరేగింపుకి గరిగలు బయలుదేరేముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలతో డప్పు శబ్దాలతో అమ్మవారికి సంబరాలు చేస్తారు. ఈ సమయంలోఆలయ ప్రాంగణంలో ద్వజస్తంభం గంట మానవ ప్రమేయం లేకుండా తనకు తానుగా మోగితేనే అమ్మవారు అనుగ్రహం పొందినట్లు భావిస్తారు. జాతరలో ఈ మూడుసార్లు జరిగే అద్భుతమైన ఆ క్షణాలను వీక్షించడం కోసం భక్తులు వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటారు. ఆ అపురూప ఘట్టాన్ని చూసి తరిస్తారు.

**జాతర తొమ్మిది రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు,భక్తులకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం**

ముత్యాలమ్మ అమ్మవారి జాతర 9 రోజులు పాటు అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఈ జాతరలో అమ్మవారిని ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనాన్ని అందిస్తారు. జాతర జరిగే తొమ్మిది రోజులపాటు వేలాదిగా తరలివచ్చే భక్తులకు దాతలు ఇచ్చిన బియ్యం పప్పు సామాగ్రితో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

**ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు**

23వ జాతర మహోత్సవ సందర్భంగా ఆలయ కళావేదిక వద్ద ఆలయ కమిటీ రాత్రి సమయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో పాటు తొమ్మిది రోజుల పాటు భక్తులను అలరించనున్నాయి. మొదటిరోజు రోజు సోమవారం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా బాబి ఈవెంట్స్ డాన్స్ బేబీ డాన్స్, 2వ రోజు మంగళవారం సురభి డ్రామా మాయాబజార్ నాటకం, 3వరోజు బుధవారం సినీ మ్యూజికల్ నైట్ 4వ గురువారం రోజు సినీ డూప్స్ వారిచే హంగామా, 5వ రోజు శుక్రవారం గుడ్ విల్ ఆర్కెస్ట్రా మ్యూజికల్ నైట్, 6వ రోజు శనివారం స్వాతి ఆర్కెస్ట్రా ,7వరోజు ఆదివారం పల్సర్ బైక్ ఝూన్సీ, రమేష్ మాస్టర్ ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ 8వ రోజు సోమవారం మ్యూజికల్ నైట్ వంటి కార్యక్రమాలు భక్తులను అలరించ నుండగా 9వ రోజు చివరి రోజు తీన్మార్ బ్యాండ్ మేళం డప్పు సౌండ్లతో పూనకాలతో అమ్మవారి భారీ ఊరేగింపు జరగనుండగా ఈ సందర్భంగా కళాకారుల గిరిజన కొమ్ము నృత్యం, విచిత్ర వేషధారణ బాణాసంచా పేలుడు వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

**జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి: భక్తులు వేలాదిగా తరలివచ్చి జాతరను జయప్రదం చేయాలి. ఆలయ కమిటీ చైర్మన్ చుక్క. గణేష్ రెడ్డి**

ఫిబ్రవరి మూడో తేదీ నుండి ప్రారంభమై 11వ తేదీ వరకు తొమ్మిది రోజులు పాటు జరిగే జాతర మహోత్సవములకు అన్ని ఏర్పాట్లు చేసి సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సుక్క గణేష్ రెడ్డి తెలిపారు ప్రత్యేక లైటింగు క్లాత్ డెకరేషన్ ఆలయ ప్రాంగణంలో నూతనంగా విగ్రహాలు ఏర్పాటు. భక్తులకు ఉచితంగా తొమ్మిది రోజులు పాటు భోజనాల భుజించేందుకు వీలుగా షెడ్స్, హోర్డింగ్ లు భార్యడ్లు, భక్తులకు తొక్కిసలాడు జరగకుండా క్యూలైన్లు త్రాగునీటి ఏర్పాట్లు తదితర ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకునే భక్తులు భద్రాచలం నుండి నేరుగా నిన్న కూడా గ్రామానికి బస్సులు ప్రయాణించడానికి ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. వివిధ కమిటీలు ఏర్పాటు ద్వారా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జాతర మహోత్సవం జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.